RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం 04 అక్టోబర్ 2025 quicktodaynews.com



## లక్కీ డ్రాలో నవీన్, మాల శ్రీ దంపతులు
# ఐదు చీరలు కైవసం

**పాలకుర్తి అక్టోబర్ 03 (క్విక్ టు డే న్యూస్ ):** పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా వద్ద కొలువై ఉన్న శ్రీ దుర్గ భవాని అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అదృష్టం వరించి బీఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ – మాల శ్రీ దంపతులు అమ్మవారి ఐదు చీరలు లక్కీ డ్రా ద్వారా కైవసం చేసుకున్నారు.నవీన్ దంపతులు





మాట్లాడుతూ అమ్మవారి చీరలు లక్కీ డ్రా ద్వారా లభించడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ దుర్గమాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యుల కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చెడుపై మేలుకి ప్రతీక దసరా

**ప్రజల ఐకమత్యం కోసం ఆకాంక్ష**

**పాలకుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి అక్టోబర్ 03(క్విక్ టుడే న్యూస్ ):** రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండుగ అనేది చెడుపై మేలుకి నిత్య నూతన ప్రతీకమని, సత్యం ఎప్పటికీ గెలుస్తుందనే స్పష్టమైన సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. "ప్రతి ఇంటా ఆనందం నిండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాం. దసరా పండుగ మన జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, ఉజ్వల భవిష్యత్తు పట్ల నమ్మకాన్ని నింపాలి" అని ఇద్దరూ అన్నారు.ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల పట్ల తమకున్న ఆప్యాయతను గుర్తుచేసుకుంటూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం.అని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు కట్టుబడి ఉన్నాం" అని వారు స్పష్టం చేశారు.అలాగే రాష్ట్రం మొత్తం శాంతి, సమృద్ధి, అభివృద్ధి వైపు ఈ దసరా పండుగ కొత్త జ్వాల, కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు.

# మహాత్ముడి స్ఫూర్తి నేటికీ సమాజానికి దారిదీపం

**ఘనంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు**



**పాలకుర్తి, అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రోడ్ బస్టాండ్ ఎదుట గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గాంధీ గారి అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు దేశానికి దిశానిర్దేశం చేశాయని గుర్తు చేశారు. ఉప్పు సత్యాగ్రహం, భారత్ విడిచిపో ఉద్యమం వంటి చారిత్రాత్మక ఉద్యమాల ద్వారా ఆయన లక్షలాదిమందికి ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీ చూపిన మార్గమే సమాజ అభ్యున్నతికి నేటికీ మార్గదర్శకమని సభ్యులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పి.జెడ్.సి. బజ్జూరి వేణుగోపాల్, నంగునూరు రవీందర్, నాగమల్ల సోమేశ్వర్, గజ్జి సంతోష్ కుమార్, అల్లాడి వెంకన్న, ఇమ్మడి దామోదర్, పన్నీరు సారంగపాణి, రాపాక సోమేశ్వర్, తమ్మి రాంబాబు, రాపాక రఘు, బైరు భార్గవ్,బోనగిరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మోసకారి కాంగ్రెస్‌కు ముగింపు పలకాలి

**ప్రజా అభివృద్ధి కోసం బీఆర్ఎస్ జెండా ఎగరాలి**

**కాంగ్రెస్‌పై గెలుపు యుద్ధానికి బీఆర్ఎస్ సిద్ధం**

**పాలకుర్తి అక్టోబర్ 03 (క్విక్ టు డే న్యూస్ ):** కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఘాటు హెచ్చరిక – పాలకుర్తి వేదిక సెగలు రేపింది పాలకుర్తి మండల కేంద్రంలోని వల్మిడి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన వేదికగా నిలిచింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలపై నిర్వహించిన ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కాంగ్రెస్‌ను నిప్పులు చెరిగి విమర్శించారు.బీఆర్ఎస్ నేతల దూకుడు వ్యాఖ్యలు"వల్మిడి దేవస్థానానికి చరిత్రలో నిలిచే అభివృద్ధి తెచ్చిందని ఎర్రబెల్లి దయన్నే నని కాంగ్రెస్ అయితే మాటలు తప్ప పనులు చేయలేదు!" అంటూ నేతలు ధ్వజమెత్తారు."ప్రజల నమ్మకాన్ని దోచుకున్న మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు!" అని నిశితంగా వ్యాఖ్యానించారు."ఐకమత్యమే మహాబలం ఒకటై కదిలితే కాంగ్రెస్‌కు పాలకుర్తి నేలపై నిలువలేని దెబ్బ తిని కూర్చోవాల్సిందే" అని పసునూరి నవీన్ స్పష్టం చేశారు. "సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పాలనలో న్యాయం జరగలేదని ఇక అదే ఆ పార్టీకి రాజకీయ సమాధి అవుతుంది!" అంటూ నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలతో మార్మోగిన సభసమావేశ వేదిక కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలతో కొట్టుకొచ్చింది. "మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి దెబ్బ – బీఆర్ఎస్ గెలుపే ప్రజల శ్రేయస్సు" అంటూ నినాదాలు నినదించాయి. గ్రామీణ ప్రాంతాల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ మీద మోపుతూ, ప్రాంత అభివృద్ధి ఎర్రబెల్లి ద్వారానే సాధ్యమైందని ప్రజల ముందుకు తెచ్చారు.బీఆర్ఎస్ సంకేతం – కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ ఖాయంఈ సమావేశంతో పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ బానర్ ఎగురవేసే శంఖారావం మోగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కుదిపేయడానికి బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో బరిలోకి దిగుతున్న సంకేతాలు స్పష్టంగా వెలువడ్డాయి. ఈ కార్యక్రమంలో వీరమల్ల జైహిందూ, పంగ సైదులు, నీరటి సోమన్న, కత్తి సైదులు, సోమనారాయణ, భీమన్న, మధు, సుధాకర్, మల్లయ్యా, రాములు, వెంకటయ్య, సోమశేఖర్, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొని కాంగ్రెస్ వ్యతిరేక పోరాటానికి సిద్ధమయ్యారు.



# వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా గళమెత్తిన చేనేత పితామహుడు గుంటక

**ఘనంగా గుంటక నర్సయ్య పంతులు జయంతి వేడుకలు**

**పాలకుర్తి, అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్):** పద్మశాలీ సమాజ ఐక్యతకు, చేనేతోద్యమానికి, విద్యా అభివృద్ధికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు గుంటక నర్సయ్య పంతులు జయంతి శుక్రవారం పాలకుర్తిలో ఘనంగా జరిగింది.రాజీవ్ చౌరస్తా వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పంతులుగారి 122వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, జనగామ జిల్లా పోపా కార్యనిర్వాహక కార్యదర్శి చిదురాల ఎల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ – నైజాం రాష్ట్రంలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా గుంటక నర్సయ్య పంతులు ఉద్యమం నడిపారని,"భృగ్వాధుల ప్రభావం" గ్రంథం ద్వారా పద్మశాలీల సిసలైన చరిత్రను వెలుగులోకి తెచ్చారని,బొంబాయి, సోలాపూర్, అహ్మద్‌నగర్, సూరత్ నగరాల్లో తెలుగు పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.అలాగే ఆయనకు "యువక కిశోరమణి", "చేనేతోద్యమ పితామహ" వంటి బిరుదులు లభించాయని, అఖిల భారత పద్మశాలి సంఘ అధ్యక్షుడిగానూ సేవలందించారని గుర్తుచేశారు. నైజాం రాష్ట్ర పద్మశాలి యువజన సంఘాన్ని స్థాపించి యువతను ఏకం చేసిన పంతులుగారు వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ స్థాపనలో కీలకపాత్ర పోషించి అధ్యక్షుడిగా వ్యవహరించారని పేర్కొన్నారు. 1946లో హైదరాబాద్ నారాయణ గూడలోని పద్మశాలి భవన్ కొనుగోలులో ఆయన కృషి మరువలేనిదని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారని సుధాకర్ అన్నారు.కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, చేనేత ఐక్య వేదిక పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లుతో పాటు చిలుకమారి ఉప్పలయ్య, ఎనగందుల శ్రీనివాస్, చిలుకమారి వరప్రసాద్, మార్గం సతీష్, చిలుకమారి శ్రీధర్, వల్లాల గౌరయ్య, చిదురాల దేవేందర్, చిలుకమారి ఆంజనేయులు, వసంత్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.





# అలాయ్ బలాయ్ లో మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ అక్టోబర్ 03 (క్విక్ టుడే న్యూస్):** మాజీ గవర్నర్,మాజీ కేంద్ర మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయ గారు నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. దసరా పండుగ అనంతరం ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు,ప్రముఖులు,సాంస్కృతిక రంగ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..సమాజంలో సామరస్యాన్ని,ఐక్యతను ప్రతిబింబించే అలాయ్ బలాయ్ ద్వారా తెలంగాణ సాంప్రదాయాల వైభవం మరింతగా వెలుగులోకి వస్తోందని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దత్తాత్రేయ కి శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా కొనసాగాలని ఆకాంక్షించారు.


# బొమ్మెరలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం



**పాలకుర్తి అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్):** పాలకుర్తి మండలం లో దసరా ఉత్సవాల అనంతరం బొమ్మెర గ్రామంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. డప్పుల మోగింపు, బాణాసంచా శబ్దాల నడుమ భక్తులు ఊరంతా ఊరేగింపుగా విగ్రహాలను తీసుకువచ్చి నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయ వేశాధారణలో, యువకులు ఉత్సాహభరితంగా పాల్గొనడం విశేషం. పసిపిల్లల నుండి పెద్దల వరకు అందరూ పండగ వాతావరణాన్ని ఆస్వాదించారు."జయ జయ దుర్గామాత" నినాదాలతో ఆకాశం మార్మోగగా, భక్తి శ్రద్ధలతో తల్లిదేవి ఆశీస్సులు కోరుకున్నారు. స్థానిక పోలీసులు, గ్రామ పెద్దలు సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. వేశాధారణలో పాల్గొన్న భక్తులు ఈ నిమజ్జనోత్సవాన్ని బొమ్మెరలో మరింత ఆకర్షణీయంగా మార్చారు.

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**టిఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు**



**పినపాక ఆర్ సీ అక్టోబర్ 3, (క్విక్ టుడే న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు టీడీపీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పిలుపునిచ్చారు. శుక్రవారం టీడీపీ నేత మద్దెల భద్రయ్య ఇంటి నందు టీడీపీ పినపాక నియోజకవర్గ హడాక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో టీడీపీ తన మార్కును చూపించాలని, ఇప్పటి నుండే కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి వీలైనన్ని సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. అన్ని మండలాల్లో వీలైనన్ని పంచాయతీలు, ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ కనకమెడల హరి ప్రసాద్ అశ్వాపురం మండల నాయకులు తుళ్లూరు ప్రకాష్ బూర్గంపాడు మండల నాయకులు జగదీశ్వరరావు మణుగూరు మండల నాయకులు కరకగూడెం మండల నాయకులు కమలాకర్ పినపాక మండల నాయకులు తోట వెంకటేశ్వర్లు గల్లా నాగభూషణం కాకర్ల సత్యనారాయణ పాయం లక్ష్మీనారాయణ మణుగూరు టౌన్ అధ్యక్షులు ఎలమటి పూర్ణ టిడిపి మహిళా నాయకురాలు కరీమునిషా బేగం వాసు రామకృష్ణ మిడిదొడ్ల వెంకటేశ్వర్లు రామ్ ఎల్లయ్య శ్రీను రాధారపు నరేష్ కమ్మ వెంకటేశ్వర్లు సిహెచ్ ప్రవీణ్ బోళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన సీఎం

**సూర్యాపేట/ నల్గొండ అక్టోబర్ 03 (క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయాన్ని దర్శించి నివాళి అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని మరియు పార్టీని ముందు ఉంటే నడిపించిన ఏకైక నాయకుడు అని గుర్తు చేశారు.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శనివారం 04 అక్టోబర్ 2025 quicktodaynews.com



# శ్రీ రమ్య హాస్పిటల్ నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

**డెలివరీ డేట్‌కి 15 రోజుల ముందే ఆపరేషన్**

**బాధిత కుటుంబానికి రూ.50వేలు ఇచ్చిన పహాడీ షరీఫ్ సీఐ**

**కేసుకు సంబంధంలేని సీఐ ఇవ్వడం ఏంటని చర్చ?**

**కల్వకుర్తిలో ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు**

**రూ. 28 లక్షల వరకు ఖర్చు చేసినట్లు భర్త ఆవేదన**



**కల్వకుర్తి / అచ్చంపేట, అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్):**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ లోవైద్యులనిర్లక్ష్యంతో నిండు గర్భిణీ స్త్రీమృతిచెందడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. డిండి మండలానికి చెందిన అంజమ్మ (23), భర్త ఆంజనేయులుతో కలిసి గర్భధారణ సమయంలో ఈ హాస్పిటల్‌లోనే చూపించుకుంటు చికిత్స పొందుతున్నారు. అంజమ్మ భర్త ఆంజనేయులు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ, "నా భార్యకు డెలివరీ డేట్ సెప్టెంబర్ 21గా ఉండగా, డబ్బు సంపాదన కోసమే సెప్టెంబర్ 6న ఆపరేషన్ చేసి, 15 రోజులు ముందే డెలివరీ చేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. రక్తహీనత ఉన్నదని చెప్పడంతో,నాగర్‌కర్నూల్ వెళ్లి రక్తం తీసుకువచ్చాం. కానీ ఆపరేషన్ సమయంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆరోగ్యం విషమించింది. చివరికి హైదరాబాద్‌లోని అగస్త్య హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. అదీ వైద్యులకు కన్సల్ట్ గా ఉండే హాస్పటల్ లకే పెషెంట్లను రిఫర్ చేయడం వైద్యులకు అలవాటుగా మారింది. తరలించగా, అక్కడ వైద్యానికి 28 లక్షల వరకు ఖర్చు చేశాం. అయినా ప్రాణం కాపాడలేకపోయాం" అని చెప్పారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కల్వకుర్తి శ్రీ రమ్య హాస్పిటల్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. బాధిత భర్త ఆవేదన వ్యక్తం చేస్తూ,అప్పులపాల య్యాం, ప్రైవేట్ హాస్పిటల్స్ లో జరిగిన నిర్లక్ష్యానికి ఎవరూ స్పందించడం లేదు. పహాడీషరీఫ్ సీ ఐ వచ్చి 50 వేలు ఇచ్చారు, కానీ ఇది సరిపోదు. న్యాయం కావాలి" అని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యానికి బలయిన ప్రాణం విలువ( ఖరీదు)50, వేలా అనీ మాట్లాడుకుంటున్నారు.ప్రస్తుతం కుటుంబ సభ్యులు ఆందోళన కొనసాగిస్తూ, అధికారుల జోక్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పోలీసులు ఇంకా స్పందించాల్సి ఉంది. వైద్యం లో యిలాంటి ఘటనలు జరుగుతుండటం వల్ల వైద్యుల దగ్గరికి వెళ్ళి చూయించు కోవాలంటే నే భయం వేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యిలాంటి ఘటన నే స్థానిక అచ్చంపేట పట్టణం లోని ఎం ఎం ఆర్ ప్రైవేటు ఆసుపత్రిలో డెలివరీ జరిగి తల్లి ప్రాణం పోయింది. ఇది కూడా వైద్యుల నిర్లక్ష్యం వల్లనే జరిగింది. ఘటనకు సంబంధించిన వైద్యుని పై వారి ప్రైవేటు హాస్పటల్ పై కూడా జిల్లా వైద్యాధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా మీడియేటర్ ల ద్వారా తల్లి ప్రాణం పోయి నష్టం జరిగి నందుకు బాధిత కుటుంబానికి 4లక్షల రూపాయలు ఇచ్చి వారి వైపు తప్పు లేకుండా చేసుకున్నారు. కానీ ఇంత జరిగినా వైద్య రాష్ట్ర జిల్లా, ఉన్నతాధి కారులు కనీసం హాస్పటల్ వైపు కూడా చూడకుండా వైద్యుని పై చర్యలు తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. కల్వ కుర్తి లో జరిగిన ఘటన కూడా ఇలాగే జరుగుతుందని సర్వత్రా చర్చనీయాంశం గా మారింది. పేదప్రజలు ప్రభుత్వాసు పత్రిలో వైద్య పరంగా సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏర్ పాటు చేసి అమలు చేస్తే వారు ఆరోగ్యం కొరకు ప్రైవేటు కు ఎందుకు వెళ్తారని బాధిత కుటుంబ సభ్యులుప్రశ్నిస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





# వైఎస్సార్ సీపీ అనకాపల్లి జిల్లా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**
అనకాపల్లి జిల్లా "వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీమెంబర్ గా డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి నియమించినందులకు వైయస్ జగన్మోహన్రెడ్డి వైయస్ ఆర్‌సిపి సీనియర్ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు కృతజ్ఞతలు తెలియపరుస్తూ హర్షం వ్యక్తంచేశారు. 2019 ఎన్నికలలో ప్రప్రధమంగా అనకాపల్లి పార్లమెంటు సీటుకు మహిళలకు కేటాయించిన ఘణత జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. ఆ సీటు దక్కించుకున్న డా" సత్యవతి ఆపదవికే వన్నేతెచ్చే విధంగా అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పధం లో నడిపించారని రమణ అప్పారావు అన్నారు. ముఖ్యంగా బొజ్జన్నకొండ ఆధునీకరణకు 13 కోట్లు, అనకాపల్లి రైల్వే స్టేషన్ లో 2వ ప్లైవోవర్ బ్రిడ్జి, ఎక్సులేటర్ , అమృత్ భారత్ లో చేర్చి అనకాపల్లి మోడల్. స్టేషన్ ఆధునీకరణకు 27 కోట్లు, అనకాపల్లిలో కేంద్రీయ విశ్వవిద్యాలయం యార్పాటు. 26కోట్లతో 100పడకలు ఆసుపత్రి ఎదురుగా అత్యాధునిక క్రిటికల్ కేర్. వార్డు నిర్మాణం, రాష్ట్రంలో మంజూరైన 17 మెడికల్ కాలేజీలలో అనకాపల్లి ని చేర్పించటంలో చేసిన కృషి నక్కపల్లి లక్క బొమ్మలు తయారు చేసే వారి అభివృద్ధికి 20 కోట్లు , పూడిమడక వద్ద సెంట్రల్ లైబ్రరీకి 30 కోట్లు,ఐదు కోట్లు సియస్ఆర్. నిధులతో వికలాంగులకు ట్రై సైకిళ్లు, పరికరాలు,డైట్ కాలేజి జంక్షన్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం తో ప్రపంచంలోనే అత్యాధునిక డ్రైవర్షన్రోడ్డుకుసత్యవతమ్మచేసిన కృషికి రమణ అప్పారావు అభినందనలు తెలిపారు. పార్లమెంటు సమావేశాల్లో అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రతిరోజూ ప్రశ్నలు సంధించి నిధులు రాబట్టినఏకైక పార్లమెంటు సభ్యురాలు సత్యవతి కొనియాడారు. ఆమెను శాలువాతో సత్కరించారు. రమణ అప్పారావు తో పాటు ఆమెను వైయస్ ఆర్ సిపి నేతలు యేడువాకుల నారాయణరావు, సత్యన్నారాయణ మాష్టారు అభినందనలు తెలిపారు.

# ఘనంగా రైతాంగ పోరాట యోధుడు నల్ల నరసింహులు జయంతి వేడుకలు

**99వ జయంతి సందర్భంగా నల్ల నరసింహులు ఘన నివాలి**

**భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన మహనీయునికి స్మరణాంజలి**




**పాలకుర్తి, అక్టోబర్ 2 (క్విక్ టు డే న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన యోధుడు నల్ల నరసింహులు గారి 99వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని నల్ల నరసింహులు విగ్రహ కమిటీ, పాలకుర్తి మండల పద్మశాలి సంఘం, మరియు పాలకుర్తి మండల తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు.జనగామ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు మరియు పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య మాట్లాడుతూ –"నల్ల నరసింహులు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, రైతు భూమి కోసం, కూలి భుక్తి కోసం, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం గెరిల్లా యుద్ధం చేసి అమరుడైనారు. ఆయన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోబమ్మెర మాజీ ఎంపీటీసీ, నల్ల నరసింహులు విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవాసాని కృపాకర్, తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షుడు & విగ్రహ కమిటీ కోశాధికారి కూరపాటి సుదర్శన్,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి & తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు భైరు భార్గవ్,తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి & పాలకుర్తి మండల పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి శ్రీరామ్ సుధాకర్,తెలంగాణ చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడు & పాలకుర్తి మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పోగు చిరంజీవి,తెలంగాణ చేనేత ఐక్య వేదిక పాలకుర్తి మండల అధ్యక్షుడు & గూడూరు గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వైట్ల రామ్మూర్తి, తో పాటు పోగు శేఖర్, పోగు మార్కండేయ, చిదురాల ప్రభాకర్, పోగు బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా వేడుకలు

**అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో**




**తొర్రూరు అక్టోబర్ 03(క్విక్ టుడే న్యూస్):**
పట్టణం కేంద్రంలోని బాలికల పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 02 గాంధీ జయంతి వేడుకలను చిధిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు. గౌరీశ ంక ర్, బిజ్జ ల . అ నిల్, కుమార్, తాటికొండ.సదాశివ,ఇమ్మడి రాంబాబు సి.హెచ్ రాము.గోపారపు నిరంజన్ మొదలగు వారు పాల్గొన్నారు.నవీన్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం తెల్లదొరల నుంచి అహింసా మార్గంలో సత్యమేవ జయతే తెల్ల దొరల నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడి భారత జాతిని ఏకతాటిపై నిలిపి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం విజయదశమి సందర్భంగా దసరా వేడుకలను నిర్వహించినారు.దసరా వేడుకలలో జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి పత్రి నీ అందరికి ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు,తమ్మీ రమేష్,ఇమ్మడి రాంబాబు,వజనపల్లి.శ్రీనివాస్ పాల్గొని దసరా ఉత్సవాలను,జరుపుకున్నారు. దసరా ఉత్సవ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ..చెడుపై మంచి సాధించిన పర్వదినం విజయదశమి అని అన్నారు. విజయదశమి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని జమ్మి చెట్టుకు పూజ చేసి కోరుకున్నట్లు తెలిపారు.



**జమ్మి చెట్టు లేకుండా**

# దసరా పండగ

**ఎమ్మెల్యే సొంత గ్రామంలో ఇలాంటి పరిస్థితి..?**

**చర్లపాలెంలో స్థానికుల ఆగ్రహం!**



**తొర్రూరు అక్టోబర్ 03(క్విక్ టుడే న్యూస్)**
పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సొంత గ్రామం చర్లపాలెంలో ఈసారి దసరా పండుగ జమ్మి చెట్టు లేకుండా జరగడం గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.దసరా పండుగ అంటే జమ్మి పూజకు ఎంతో ప్రాముఖ్యత,రామాయణం నాటి నుండి జమ్మి ఆకులకు ప్రత్యేక స్థానం ఉంది.దసరా రోజున జమ్మి ఆకులు అందుకోవడం,పంచుకోవడం శుభప్రదమని ప్రజలు నమ్ముతారు. అలాంటి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే జమ్మి చెట్టు సొంత ఎమ్మెల్యే గ్రామంలో లేకపోవడం బాధాకరం అని గ్రామస్థులు మండిపోతున్నారు.ఇప్పటివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదని పెద్దలు గుర్తు చేస్తున్నారు.సొంత ఎమ్మెల్యే గ్రామంలోనే దసరా పండుగ ఇలా జరగడం చాలా దురదృష్టకరం అంటూ గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పండుగకి ఊర్లో జమ్మి చెట్టు కింద పూజలు జరిగే దృశ్యం ఈసారి కనిపించకపోవడం గ్రామస్థులకు కంటతడి పెట్టించింది.పండుగ వాతావరణం మధ్యలో జమ్మి పూజ లేకపోవడంతో ఇది నిజంగానే దసరా పండుగేనా.. లేక ఏదో సాధారణ వేడుకా..? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మహిళలు, యువతులు కూడా ఇదే అంశంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,సొంత ఊర్లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మిగతా ఊర్ల పరిస్థితి ఎలా ఉంటుందో...? అని ప్రశ్నిస్తున్నారు.



**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

# రోడ్డు మరమ్మతులు

**తొర్రూరు అక్టోబర్ 03(క్విక్ టుడే న్యూస్)**



తొర్రూరు నుండి బొడ్లాడ వెళ్లే రహదారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రహదారి మధ్యలో గుంటలు ఏర్పడి వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ముందుకు వచ్చారు. సుమారు రూ.15 వేల వ్యయంతో రహదారి మరమ్మతు పనులు చేపట్టి, ప్రయాణికులకు ఊరట కలిగించారు.ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ దామెర సరేష్ మాట్లాడుతూ...ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వెంటనే స్పందించి సేవా భావాన్ని చాటుతున్న డా. రామ నర్సయ్య సేవా తత్వం అభినందనీయం.రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం ఇది రెండవసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్ పాల్గొన్నారు.



## పాలకుర్తి ఆలయంలో భక్తి వైభవం

### సోమేశ్వరునికి వెండి శంఖదార అర్పణ

### ఆలయ అభిషేకానికి వెండి శంఖదార సమకూర్చిన భక్తుడు


**పాలకుర్తి, అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్ ):**
పాలకుర్తి ప్రాంతానికి ఆధ్యాత్మిక వైభవాన్నిచ్చే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం భక్తి ప్రబలంగా అలముకుంది. హైదరాబాద్‌కు చెందిన భక్తులు మెతుకు సంతోష్ కుమార్–సుధ దంపతులు తమ ఆరాధ్య దైవానికి వెండి శంఖదారాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు.సుమారు 500 గ్రాముల మిశ్రమ వెండితో ప్రత్యేక నైపుణ్యంతో రూపొందించిన ఈ శంఖదారం విలువ రూ.60,000గా ఉంది. దైవభక్తి నిండిన వాతావరణంలో ఆలయ అర్చకులు శంఖదారాన్ని స్వామివారి సన్నిధికి సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన గర్భగృహంలో ఘంటానాదాలు, మంత్రోచ్చారణల మధ్య ఈ సమర్పణ కార్యక్రమం సాగింది.ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు మాట్లాడుతూ, "భక్తులు సమర్పించిన ఈ శంఖదారం ఇకపై స్వామివారి అభిషేక కార్యక్రమాల్లో ప్రత్యేక పాత్ర పోషించనుంది. పూజా కార్యక్రమాల శోభను మరింత పెంపొందించబోతోంది" అన్నారు.ఈ పుణ్యకార్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు పాల్గొన్నారు. భక్తుల గోష్ఠి జపాలు, హారతుల మధ్య ఆలయ ప్రాంగణం భక్తి స్ఫూర్తితో కదలాడింది.

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే

### 14 నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్

### కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదని హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్టోబర్3:**
కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో



ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మైక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంత మాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్సెటెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గవర్నర్, సీఎం తదితరులు



**హైదరాబాద్, అక్టోబర్ 3 (క్విక్ టుడే న్యూస్):**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.




# ఒకరి కోసం ఆగని సమాజం

### గాంధీ జయంతి గౌరవంతో దసరా సంబరాలు

### ప్రజల ఆనందాన్ని తగ్గించ లేకపోయిన మద్యం ఆంక్షలు



**పాలకుర్తి, అక్టోబర్ 3 (క్విక్ టు డే న్యూస్):**
ఈ సంవత్సరం స్పెషల్‌గా గాంధీ జయంతి, దసరా పండగ ఒకే రోజు జరగడంతో, రాష్ట్రవ్యాప్తంగా పండుగ ఉత్సాహం ప్రత్యేకంగా కనిపించింది. ప్రభుత్వం మద్యం దుకాణాలు మూసివేయడం వంటి ఆంక్షలు విధించినప్పటికీ, ప్రజలలో పండగ ఆనందాన్ని ఏ ఇతర అంశం ఆగనివ్వలేదు. మన సంప్రదాయాలకు కీలకమైన ఈ పండుగలో,



కుటుంబమంతా కలసి పూజలు, ఆచారాలు, పండుగ వంటకాలు, పరస్పర ఆశీర్వాదాలతో హాజరయ్యారు. పిల్లలు, యువత ప్రతిష్ఠాత్మకంగా పండగను ఆస్వాదిస్తూ వివిధ కళారూపాలలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మఱియు అమ్మవారి ప్రత్యేక పూజలు పండుగకు ప్రత్యేక అర్థాన్ని జోడించాయి. ఈ రోజున మద్యం రద్దు కోసం సన్నద్ధమైన చర్యలు ఉండటం వలన కొంతమంది కొన్నిసేపుల కష్టాలు వ్యక్తం చేశారు. వారు "పండగ సంబరం ఆనందాన్ని మద్యం లేకుండా ఎలా పూర్తి చేయగలం?" అని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, మరోవైపు గాంధీ జయంతిని గౌరవించే వర్గం ఏమని చెప్పిందంటే, "గ్యాంధీ గారి విలువలను గుర్తు చేసుకుంటూ తాత్కాలికంగా ఎలా చేయాల్సిన త్యాగాలు ఉంటాయో ఎద నవలసిందేమీ లేదు. పండగ ఆనందం సంప్రదాయంతోనే జరగాలి" అని భావించారు. ఈ వాదనలు ఉన్నా, సమాజం ఒకరి కోసం ఆగడం లేదు. పండగ తమదైన శైలిలో, సాంస్కృతిక ఆచారాలతో ఆనందంగా కొనసాగింది. ప్రతి వీధి, ప్రతి ఇంటిలో పండగ సంస్కృతి పరిపూర్ణంగా సంబరంగాచింది. ఈ సందర్భంలో పండగకు వచ్చే సాంప్రదాయ విలువలకంటే, సాంఘిక సౌహార్దం, కుటుంబ బంధాలను ఊఅగించుకోవడం ముఖ్యమని స్పష్టమైంది. గాంధీ జయంతి స్మరించుకుంటూ త్యాగాన్ని పాటిస్తూ పండగ సాధ్యం చేసుకోవడం సమాజానికి ఒక మంచి సందేశమే విసరింది. ఈ విధంగా, దసరా పండగ ఉత్సవం గాంధీ జయంతి ఆంక్షలను గౌరవిస్తూ కూడా ప్రజల సంస్కృతి, ఆనందంగా కొనసాగింది.ఈ సంవత్సరం గాంధీ జయంతి, దసరా పండగ ఒకే రోజున జరగడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం ప్రత్యేకంగా ఉత్సాహభరితంగా సాగింది. ప్రభుత్వం మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించినప్పటికీ, ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు, ఆచారాలు జరుపుకొని పండుగను ఆనందంగా ఆస్వాదించారు. చిన్న పిల్లల నుండి పెద్దవారివరకు అందరూ సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పండుగ ఉత్సాహాన్ని పెంచారు.మద్యం రద్దు కారణంగా కొంతమందికి అసౌకర్యం కలిగినప్పటికీ, అందరూ ఉత్సవాన్ని పండగ మాత్రమే కాకుండా కుటుంబ సాంస్కృతిక విలువల ప్రయోజనంగా మార్చుకున్నారు. గాంధీ జయంతి త్యాగ విలువలను గౌరవిస్తూ, ఒక్క రోజు మద్యం మానుకునే త్యాగమే ఎక్కువ ప్రయోజనాన్ని కలిగిస్తుందని అనుకున్నారు. అందువల్ల, పండగ వాతావరణంలో ఎన్నో వాదనలు ఉన్నా, సమాజం ఒకరి కోసం ఆగకపోయినా పండగ తను గుర్తు పెట్టుకున్న సంప్రదాయాలతో, సాంస్కృతిక ఆనందంతో సాగిపోయింది. ఈ ఉత్సవం సమాజానికి త్యాగం, సద్గుణాలు, ఆనందం అన్న దర్పణాన్ని చూపుతూ, పండుగను స్వేచ్ఛగా, శృతి సుఖంగా చెలామణి చేసింది. ఇలా గాంధీ జయంతి ఆంక్షలను గౌరవిస్తూ కూడా దసరా పండగ ఉత్సవం తనదైన దారిలో ప్రజల హృదయాల్లో వెలుగులు నింపింది .

# అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ

### బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, అక్టోబర్3 (క్విక్ టుడే న్యూస్):**
అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన





సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరా తోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు




**అమరావతి, అక్టోబర్3 (క్విక్ టుడే న్యూస్):**
ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడిరచింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకుÑ ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

### భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

### అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు

**మాస్కో, అక్టోబర్3:**
రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండిరచారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే



ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడిరచారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడిరచారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు.